అంబేద్కర్ కృషితోనే రాజ్యాంగ ఫలాలు


చుంచుపల్లి: పోస్టాఫీస్ సెంటర్‌లో...

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళి అని పలువురు వక్తలు అన్నారు. భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆదివారం ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాట్లాడుతూ... అవమానాలు పొందిన చోటే సత్కారాలు పొంది ప్రపంచానికి స్ఫూర్తిదాతగా, మహోన్నత నేతగా ఎదిగిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రతీఒక్కరికీ స్ఫూర్తి అన్నారు. అంబేద్కర్ కృషి ఫలితంగానే ప్రజలకు రాజ్యాంగ ఫలాలు అందుతున్నట్లు చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. నాటి సాంఘిక దురాఘతాలకు ఎదురొడ్డి దేశంలో ఆర్థిక, సామాజిక అసమానతలను రూపుమాపారని కొనియాడారు. కులం, మతం, ప్రాంతం, భాష తేడా లేకుండా వివక్ష లేని సమాజాన్ని సృష్టించేందుకు శాంతియుతంగా, సామరస్యంగా వివిధ వర్గాల సమస్యలు పరిష్కరిస్తూ సమానత్వాన్ని తీసుకొచ్చేందుకు అంబేద్కర్ రాజ్యాంగాన్ని సాధనంగా అందించారని గుర్తుచేశారు. – సాక్షి నెట్‌వర్క్


ఇల్లెందు: అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు


ఇల్లెందు: నివాళులర్పిస్తున్న ఏరియా జీఎం జాన్ ఆనంద్


నివాళులర్పిస్తున్న ఎన్డీ నాయకులు


కొత్తగూడెంటౌన్: గాంధీపథం ఆధ్వర్యంలో...


కోర్టు హాల్‌లో అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళి


బీఎస్పీ కార్యాలయంలో...


సింగరేణి(కొత్తగూడెం): రామవరంలోని మాతాశిశు ఆస్పత్రిలో...


జీకే ఓసీలో నివాళులర్పిస్తున్న కార్మికులు


నివాళులర్పిస్తున్న సింగరేణి అధికారులు


కొత్తగూడెం(సూపర్‌బజార్): బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయంలో...


అంబేద్కర్ విగ్రహం వద్ద..


చుంచుపల్లి: నివాళి అర్పిస్తున్న రుద్రంపూర్ విశ్వహిందూ పరిషత్ యువకులు


ఆర్టీసీ కార్మికులు, నాయకుల ఆధ్వర్యంలో...


పాల్వంచరూరల్: దంతలబోరు ఎస్సీ కాలనీలో...,


లక్ష్మీదేవిపల్లిలో...


ఇల్లెందురూరల్: రాఘబోయినగూడెంలో...


కొత్తగూడెంరూరల్: దిశ ప్రొటెక్షన్ ఆధ్వర్యంలో...


కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో...


పాల్వంచ: ప్రదర్శన నిర్వహిస్తున్న ఎస్సీ, ఎస్టీ నాయకులు,


నివాళులర్పిస్తున్న కేటీపీఎస్ సీఈలు


హెచ్ 142 కార్యాలయంలో...


జూలూరుపాడు: చంద్రుగొండ క్రాస్‌రోడ్‌లో..


దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో...


పూలమాలలు వేస్తున్న టీఎస్‌టీటీఎఫ్ నాయకులు


ఇల్లెందు(టేకులపల్లి): ఎంపీడీవో కార్యాలయంలో...


బోడు గ్రామంలో...

క్లుప్తంగా

జాతీయ అథ్లెటిక్స్‌లో పతకాలు సాధించాలి


ఎంపికలను ప్రారంభిస్తున్న పరంధామరెడ్డి

పాల్వంచ: క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయి అథ్లెటిక్స్‌లో పతకాలు సాధించాలని జిల్లా క్రీడల అధికారి ఎం.పరంధామరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక శ్రీనివాస కాలనీలోని జిల్లా స్పోర్ట్స్ అథారిటీ గ్రౌండ్‌లో నిర్వహించిన జిల్లా మిడిల్, లాంగ్ డిస్టెన్స్ అథ్లెటిక్స్ ఎంపికలను జిల్లా క్రీడల అధికారి ప్రారంభించారు. మాట్లాడుతూ... ఎండను లెక్కచేయకుండా జిల్లా నలుమూలల నుంచి 200 మంది క్రీడాకారులు ఎంపికలకు హాజరు కావడం పట్ల అభినందించారు. రానున్న అథ్లెటిక్స్ పోటీల్లో జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు పేరు తీసుకు రావాలన్నారు. టెన్నిస్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ యుగంధర్‌రెడ్డి మాట్లాడుతూ... పాల్వంచ, కొత్తగూడెంలో స్పోర్ట్స్ అథారిటీ సహకారంతో సింథటిక్ టెన్నిస్ కోర్టులు అందుబాటులోకి వచ్చాయని, సమ్మర్ క్యాంపులు నిర్వహించనున్నట్లు చెప్పారు. అనంతరం 25 మంది క్రీడాకారులను ఎంపిక చేసారు. వీరు ఈనెల 28న సూర్యాపేటలో జరగనున్న రాష్ట్ర అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొననున్నారు.

చలివేంద్రం ప్రారంభం

ఇల్లెందు(టేకులపల్లి): ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ పిండిపోలు రామయ్య సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ గౌరవ అధ్యక్షుడు, బొమ్మనపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ ఏఈ పిండిపోలు బుజ్జి కన్నయ్య బొమ్మనపల్లి గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఆదివారం ప్రారంభించారు. రామయ్య జ్ఞాపకార్థం మనుమడు నిశ్చయ్‌రామ్ స్థానిక కార్మికుడు మల్హార్‌కి నూతన వస్త్రాలు అందజేశాడు. స్వాతంత్ర్య సమర యోధుడు, రిటైర్డ్ హిందీ ఉపాధ్యాయుడు రామయ్య జ్ఞాపకార్థం 25 సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పీబీ కన్నయ్య తెలిపారు.పిండిపోలు రాజేశ్వరి, భూక్యా దేవ్‌సింగ్, కూరపాటి లక్ష్మీనారాయణ, చరణ్, వసీం, యాకూబ్, షఫీక్, లాలు, ముఖేష్, మధు, భావ్‌సింగ్, బాలాజీ పాల్గొన్నారు.

రేపు బీఆర్‌ఎస్ సమావేశం

ఇల్లెందు: ఈనెల 16న ఇల్లెందులో బీఆర్‌ఎస్ సమావేశం నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బానోతు హరిప్రియ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం పట్టణంలోని ఐతా ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ఐదు మండలాలు, పట్టణ కమిటీ, అనుబంధ సంఘాల కమిటీల నేతలు హాజరు కావాలని కోరారు.

జార్జిరెడ్డికి నివాళి


నివాళులర్పిస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

ఇల్లెందు: ఉస్మానియా యూనివర్సిటీ పరిశోధన విద్యార్థి అణు భౌతిక శాస్త్రంలో బంగారు పతకం సాధించిన ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాల నిర్మాత జార్జిరెడ్డి నిత్య పోరాట ఉత్తేజమని పీడీఎస్‌యూ జిల్లా కోశాధికారి జె.గణేష్ అన్నారు. జార్జిరెడ్డి 52వ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. సిద్ధు, రాజు, వినయ్, నవీన్, ప్రణీత్ పాల్గొన్నారు.

తాగునీటి వృథా


రోడ్డుపై పారుతున్న నీరు

పాల్వంచ: తాగునీటి పైపులైన్ లీకేజీ కారణంగా తాగునీరు వృథా అవుతోంది. పట్టణంలోని గట్టాయిగూడెం నుంచి ఒడ్డుగూడెంకు వెళ్లే మలుపు వద్ద పైపులైన్ లీకేజీ ఏర్పడి కొన్ని రోజులుగా నీళ్లు రోడ్డుపై పారుతున్నాయి. రాకపోకలకు ఇబ్బందిగా ఉందని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా పైపులైన్‌కు మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

వైఎస్ జగన్‌పై దాడి అప్రజాస్వామికం

పాల్వంచ: ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో ఉండగా అతనిపై దాడికి పాల్పడటం అప్రజాస్వామికం అని పలువురు అభిమానులు ఖండించారు. ఆదివారం పాల్వంచలో విలేకరులతో మాట్లాడుతూ... వచ్చే ఎన్నికల్లో మళ్లీ వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అవుతారనే అక్కసుతో, ప్రజల ఆదరణను ఓర్వలేక ఉద్దేశపూర్వకంగానే టీడీపీ, జనసేన నాయకులు దాడికి పాల్పడ్డారని, వారు ఎంతటి వారైనా పోలీసులు పట్టుకుని కఠినంగా శిక్షించాలన్నారు. కార్యక్రమంలో షేక్.ఖలీల్ పాషా, గంగుల సాయిరెడ్డి, గంగుల నరేందర్‌రెడ్డి ఉన్నారు.

భద్రాద్రి రామయ్య చెంతకు పాదయాత్ర


పాదయాత్రగా వెళ్తున్న సగర సంఘం నాయకులు

చుంచుపల్లి: తెలంగాణ సగర సంఘం అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్ ఆధ్వర్యంలో హైదరాబాదు నుంచి భద్రాచలం వరకు మహా పాదయాత్రలో భాగంగా ఆదివారం కొత్తగూడేనికి చేరుకున్నారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా సగర సంఘం నాయకులు పాదయాత్ర బృందాన్ని కలిసి సంఘీభావం తెలిపి వారితోపాటు కొద్దిదూరం పాదయాత్ర కొనసాగించారు.

ఈ సందర్భంగా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్ మాట్లాడుతూ... సగర వంశంలో జన్మించిన శ్రీరాముని కల్యాణానికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలను ఈ నెల 17న భద్రాచలంలో జరగనున్న కల్యాణంలో అధికారికంగా మిథిలా వేదిక మీదుగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతీ సంవత్సరం ప్రభుత్వం అధికారికంగా పట్టు వస్త్రాలు, తలంబ్రాలను సగర వంశీయుల ద్వారా స్వీకరించే విధంగా ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ పాదయాత్రలో తెలంగాణ రాష్ట్ర సగర సంగం రాష్ట్ర కోశాధికారి వడ్లకొండ కుమార స్వామి, సగర సంఘం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల రమేష్, ఉపాధ్యక్షులు మంగనూరి రఘు,కొత్తగూడెం జిల్లా సగర సంఘం బాధ్యులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామికి పూజలు


ఇల్లెందు: హరిహర క్షేత్రంలో...


జూలూరుపాడు: శ్రీసీతారామాలయంలో..

ఇల్లెందు: రాష్ట్ర దేవాదయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ హరిహర క్షేత్రంలో అయ్యప్ప స్వామి జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం మహా అన్నదానం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ఆలయ కమిటీ ధర్మకర్తల మండలి ఈఓ సూర్యప్రకాషరావు పాల్గొన్నారు.

కొత్తగూడెంటౌన్: అయ్యప్ప స్వామి పుట్టినరోజును పురస్కరించుకుని ఆదివారం అయ్యప్ప భక్తులు కొత్తగూడెంలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

జూలూరుపాడు: అయ్యప్పస్వామి జయంతి సందర్భంగా ఆదివారం మండలంలోని పలు ఆలయాల్లో స్వామి వారికి అయ్యప్ప భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్ప భక్తుల కమిటీల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

ఇల్లెందు(టేకులపల్లి): అయ్యప్ప స్వామి పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని శ్రీకోదండ రామాలయంలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి, టేకులపల్లి శ్రీ కోదండ రామాలయం అయ్యప్ప భక్త బృందం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. భక్తుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్న ప్రసాద వితరణ చేశారు.

ఇళ్లలో పోలీసుల సోదాలు

పాల్వంచ: పట్టణంలోని పలువురు ఫైనాన్సియర్ల ఇళ్లలో పోలీసులు శనివారం రాత్రి తనిఖీలు చేశారు. పోలీసుల కథనం మేరకు వివరాలు... పోలీస్ టాస్క్‌ఫోర్స్, పట్టణ ఎస్‌ఐ రాము ఆధ్వర్యంలో పట్టణంలోని రాము, సుగుణరెడ్డి, దానం నర్సింహారావు, భరత్, అరుణ్‌రెడ్డిల ఇళ్లల్లో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎన్నికల సందర్భంగా తనిఖీలు నిర్వహించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఘనంగా బోనాలు


బోనాలతో వస్తున్న మహిళలు

ఇల్లెందు(టేకులపల్లి): మొక్కంపాడు తండాలో శనివారం శ్రీలక్ష్మి, భూలక్ష్మి సహిత శీతల పరమేశ్వరి (బొడ్రాయి), శ్రీ రేణుక పరమేశ్వరి (ముత్యాలమ్మ), శ్రీ రణపోతురాజు తదితర గ్రామ దేవతల ప్రతిష్ఠా మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ వేడుకల్లో భాగంగా ఆదివారం గ్రామంలో మహిళలు తరలివచ్చి బోనాలు సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు.

ఎగిసిపడిన మంటలు

ఇల్లెందురూరల్: లచ్చగూడెం చెరువు లోతట్టులో ఏపుగా పెరిగిన గడ్డికి ఆదివారం ప్రమాదవశాత్తు నిప్పు అంటుకోవడంతో క్షణాల్లో వ్యాపించింది. సమీపంలోని రైతులు పంట చేలమీదకు మంటలు రాకుండా వెంటనే మోటార్లు ఆన్ చేసి నీటితో చెరువు శివారు ప్రాంతాలను తడిపారు. విషయం తెలుసుకున్న ఫైరింజన్ అక్కడకు చేరుకొని మంటలను పూర్తిస్థాయిలో ఆర్పివేయడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు.

వేతనాలు అందేదెప్పుడో?

- జీపీ కార్మికులకు అందని జీతాలు
- ఇబ్బందులు పడుతున్న సిబ్బంది


పారిశుద్ధ్య పనులు చేస్తున్న కార్మికులు

సుజాతనగర్: పారిశుద్ధ్య కార్మికుల కష్టాలు వర్ణణాతీతం. ప్రజల ఆరోగ్యం కాపాడుతున్న గ్రామ పంచాయతీ కార్మికులకు సకాలంలో వేతనాలు అందడం లేదు. ఒకటి కాదు, రెండు కాదు... ఏకంగా నాలుగైదు నెలలుగా వేతనాలు అందడం లేదు. పారిశుద్ధ్య కార్మికులుగా పూట గడవలేని వారే పనిచేస్తుంటారు. అలాంటి వారికి అనేక కారణాలతో నెలల తరబడి జీతాలు ఇవ్వకపోవడంతో గుండె తరుక్కుపోతోంది. వేతనాలు రాకపోవడంతో కుటుంబ పోషణ భారమై ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయకపోవడంతో మల్టీపర్పస్ వర్కర్లకు జీతాలు అందని పరిస్థితి. గ్రామ పంచాయతీ కార్మికులు వీధుల్లోని చెత్తచెదారం ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తుంటారు. ప్రతీరోజు ఉదయం ఆరు గంటలకే విధులకు హాజరై సాయంత్రం వరకు వీధుల్లోని చెత్తచెదారం లేకుండా చేయడం, డ్రెయినేజీలను శుభ్రం చేస్తుంటారు. సకాలంలో జీతాలు అందకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రతీ జీపీలోనూ పెండింగ్...

మండలంలో 20 గ్రామ పంచాయతీలు ఉండగా వాటి పరిధిలో సుమారు 67 మంది కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. మండలంలో కొన్నిచోట్ల నాలుగు నెలలుగా, మరికొన్ని చోట్ల ఎనిమిది నెలలుగా, ఇంకొన్ని చోట్ల రెండు నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయి. సర్పంచుల పదవీకాలం ముగిసిపోవడంతో జనవరిలోనే జీపీ ఖాతాలన్నీ లాక్ అయ్యాయి. చిన్న గ్రామపంచాయతీల్లో డబ్బులు లేక కార్మికులకు వేతనాలు ఇవ్వని పరిస్థితి నెలకొంది. అప్పటికే ఉన్న డబ్బులన్నీ చేసిన పనులకు ఖర్చు కావడం, ఇంకా కొన్ని పనులకు సరిపోకపోవడం వంటి పరిస్థితులు నెలకొన్నాయి. ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా నాలుగైదు నెలలుగా జీతాలు రాకుంటే ఎలా పనిచేయాలని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో 500 లోపు జనాభా ఉంటే ఒకరిని, వెయ్యి లోపు జనాభా ఉంటే ఇద్దరిని, వెయ్యి కంటే ఎక్కువ జనాభా ఉంటే ముగ్గురిని గ్రామపంచాయతీల్లో నియమించి వారికి నెలకు రూ.9,500 చొప్పున వేతనం అందిస్తున్నారు. ఇంటి పన్ను, ఇతర ఆదాయం నుంచి సిబ్బందికి వేతనాలు చెల్లిస్తున్నారు.

పస్తులుండాల్సి వస్తోంది...



మాకు ఏడు నెలలుగా జీతాలు రావడం లేదు. పేదకుటుంబాల నుంచి వచ్చిన మాకు జీతాలు సకాలంలో ఇవ్వకుంటే ఎలా పని చేసేది. మాకు ఇచ్చే జీతం చాలా తక్కువ. నెలలో సక్రమంగా పనిచేస్తేనే కుటుంబం గడవడం కష్టం. ఇలా నెలల తరబడి ఇవ్వకుంటే పస్తులుండాల్సిన పరిస్థితి.

– సురేష్, మల్టీపర్పస్ కార్మికుడు, కోమటిపల్లి

ఇబ్బందిగా ఉంది..



పదిహేనేళ్లుగా తక్కువ వేతనంతో పనిచేస్తున్నాను. ప్రభుత్వం ఇస్తున్న వేతనం సరిపోవడం లేదు. పెరిగిన ధరలకు తోడు తక్కువ వేతనంతో కుటుంబ పోషణ ఇబ్బందిగా ఉంది. గత ప్రభుత్వానికి పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వమైనా తమ సమస్యలు పరిష్కరించాలి.

– మంగ్యా, మల్టీ పర్పస్ కార్మికుడు, నిమ్మలగూడెం